పల్లవి. వెలుగులు చిమ్మే విష్ణు ప్రభల తోటి,
ఇలపైకి అరుదెంచె యతిరాజ చంద్రుడు . ||వెలుగులు||

అనుపల్లవి. దీపావళి దివ్య పుణ్య తిథి నాడు,
అపురూప దీప్తులతో అవని కరుదెంచె . ||వెలుగులు||

1. అల్లారు ముద్దుల వేంకని తనుయుడిగ,
అలమేలు మంగమ్మ పుణ్య గర్భము నందు,
కలి కల్మష హర కేశవ మంత్రము,
ఎల్లరికి అందించు సూర్యు డుదయించె. ||వెలుగులు||

2. విజ్ఞాన జ్యోతుల వైష్ణవము వెదజల్ల,
ప్రజ్ఞాన చంద్రుడు పుడమికి వచ్చె,
అజ్ఞాన తిమిరము అంత మొందించను,
సుజ్ఞాన సారమే స్వామి రూపము నొచ్చే. ||వెలుగులు||

3. చిన్న జీయరులై చిరు నవ్వు నవ్వగ,
పున్నమిగ జ్ఞానము భూమిపై వచ్చె,
వెన్నని కీర్తులు విశ్వముకు చాటుచూ,
ఎన్నెన్నో కార్యములు స్వామి ఒనరించె. ||వెలుగులు||

4. మంగమ్మ తనయుడా! మంగళాకారుడా!
గంగ జనకుని సుతుడా! జ్ఞాన ప్రదాతా!
వంగి నీ పదములకు వినయముగ మ్రొక్కేము,
మంగళా శాసనము మాకిమ్ము స్వామి. ||వెలుగులు||

*రమాకాంతరావు చాకలకొండ. M.Sc, MA, M.Com, M.Tech, M.Tech(IT), MBA, MCA, M.Phil, PGDM, PG Dip IR&PM*
*బుధవారం, 25 సెప్టెంబర్ 2013*